# మెత్తని దొంగలు

## బలివాడ కాంతారావు

ఉమాపతి పేరుకు తగ్గ మనిషని నిరూపించుకున్నాడు. దుష్టులపై పరమశివుడు మూడో నేత్రం విప్పి భస్మం చేసినట్టే తను తన కలాన్ని త్రిప్పి నేరస్థుల్ని కఠినంగా శిక్షించి వేస్తున్నాడు. జుడీషియల్ మేజిస్ట్రేట్ గా వుండి, ఇల్లు, కోర్టు తప్పించి ఒక స్నేహం, విశ్రాంతి యెరుగని ఉమాపతి చివరకు రెండు నెలలు సెలవు తీసుకున్నాడు లాయర్లు, కోర్టుపక్షులు, ఉద్యోగులు, సాక్షులు, నేరస్థులు తనకు చుట్టూ యినుప గజాలై యున్నాళ్ళూ తననే ఒక బందీని చేశారు. సెలవు అనే ఇంద్రజాలంతో ఈ జైలునించి తప్పించుకుని తన మేనమామ వున్న పల్లెటూరికి ఏకాంతంగా ప్రయాణం కట్టాడు. భార్యను ఇద్దరి పిల్లలను రాజమండ్రి మామగారింటికి పంపించి వేశాడు.

ఈ పల్లెలో ఈ రెండు నెలలు హాయిగా గడపగలనని ఆ వాతావరణం చూసి నిర్ధారించుకున్నాడు. మేనమామ గ్రామపెద్ద వయసులో తనకంటె పదేళ్ళు పెద్ద. నలుగురు పిల్లల తండ్రయినా ఇంకా ఎక్కడా ఒక పండు వెంట్రుక లేదు. తన పెద తండ్రి కూడా ఈ వూరిలోనే వున్నాడు. అతను తన వ్యవసాయం, ఎనమండుగురి పిల్లల ప్రాభవం తప్పించి యింకెవరి జోలికి పోడు. వీళ్ళ ఇద్దరి చుట్టం తను.

ప్రొద్దు గ్రుంకి తూరుపు ఆకాశాన్ని నలుపు చేసినా ఆ నల్లని బొగ్గు గనినుంచి వజ్రాలు మెరుస్తున్నట్లు అక్కడక్కడ చుక్కలు పొడిచాయి. ఆ సమయంలో ఉమాపతి ఒక ఆడది ఆవేదనగా తలచి తలచి యేడవటం విన్నాడు. ఓక్షణం కారణం అడుగకూడదని నిర్ధారించుకున్నా ఆ యేడుపుతో బాటు ఒక మగవాని మాటలు వినరాగానే ఆ రోదనకు కారణాన్ని మేనమామను అడిగాడు.

'అదా — ఒక మెత్తని దొంగ. మొగుడు విడాకు లివ్వడానికి రెడీగా వున్నాడు. తెచ్చి కన్నారింట్లో బలవంతాన ఈ వేళ



సాయంత్రమే దిగబెట్టాడు కారణం చెప్పక్లేదేమి కమ ?"

"ఆ మొగ గొంతుక యెవరిది?"

"వాడో మెత్తని గొంగ. ఎప్పుడూ నిషామీద వుంటాడు. ఇదొక్కర్తే కూతురు. పెళ్ళాం పోయి పదేళ్ళు దాటింది."

ఆ తండ్రి అన్నమాటలు విన్నాడు కాబట్టి దీని లోతుల్లోనికిపోతే, ఒక కేసు యిక్కడా మెదడులో అల్లుకుపోతుందని యింకేమీ అడగలేదు

అలవాటుపడిన మెదడు ఆ రాత్రి ఆలోచించకుండా వూరుకోలేదు ఆడవాళ్ళ నెందరినో బోనెక్కించి వాళ్ళ సాక్ష్యాన్ని ఇదివరకు రాసుకున్నాడు. ఆడదాని శీలానికి సంబంధించిన కేసులు పందలకొద్దీ తను పరీక్షించి తీర్పు చెప్పాక యిప్పుడు ఆడవాళ్ళంటే తనకో హేగు భావం యేర్పడింది. ఆడా మగా తన యెదరగా బోనెక్కారు. ఆడది బోనెక్కితే గోడ, మగాడు బోనెక్కితే తడికేనన్న సామెతతో తనూ యేకీభవిస్తాడు.

ఆ యేడిసిన ఆడది యెలాంటిదో నన్న వూహ తనకో ఎరగకుండానే నిద్ర వచ్చేసింది ఆ మరుసటి రోజు ఉదయం ఉమాపతి పెదనాన్న దగ్గరకు ఒక యువకుడు వచ్చి ప్రాధేయపడుతున్నాడు. వాడికి కావలసిన అప్పును పొందలేక పోవడానికి కారణం వాడికి ఆస్తిపాస్తు లేమీ లేవు వాడికున్న ఆస్తి అంతా వాడి

భుజబలమే. గట్టిగావున్న కాళ్ళు చేతులతో గడించినది తన పొట్టకే సరిపోయేటప్పుడు వాడు అప్పు యెలా తీర్చగలడు?

'అంత బ్రతిమాలుతున్నాడు, మంచివాడిలా వున్నాడు కొంతలో కొంతైనా ఈయలేకపోయారా?' అక్కడేవున్న ఉమాపతి వాడు వెళ్ళాక పెదతండ్రితో అనగానే—

'వాడా! ఒక మెత్తని దొంగ. పొరుగూర్లో ఒక యెర్రగా బుర్రగా వున్న దానితో పొత్తు కుదుర్చుకుని... ఉన్న పెళ్లానికి విడాకులివ్వడానికి సాహసిస్తున్నాడు. విడాకులివ్వాలంటే దాని తండ్రికి డబ్బివ్వాలి. ఆ పాపం ఈ అప్పిచ్చి నన్నొడిగట్టుకోమంటావా?'

ఆ ముందురోజు రాత్రి ఆ అడది యెందుకేడ్చిందో ఉమాపతికి అర్థమైంది. ఒక గ్రీకు వీరునిలా వున్న ఈ వ్యక్తివేపు పదేపదే చూడాలని తనకేమనసు పుకుతోంది. అలాంటప్పుడు ఆ తాళి కట్టించుకున్న ఆడది యెందుకు విడాకులకు ఒప్పుకుంటుంది?

ఉమాపతి రోజులా ఒంటిగా యేటిగట్టు వెంబడే సాయంత్రం నడిచాడు. కొంత దూరం పోయాక యేటి ఒడ్డునే వున్న జీడి తోటలను దాటి సరుగుడు తోటల్లో పడ్డాడు. తోటలో నిల్చుని ఆకాశం వేపు చూస్తుంటే, చెట్లు చెదరిన తెల్ల మేఘాలను అందుకున్నట్లేవున్నాయి. చిలకలు గుంపులుగా చెట్లపై యెగురుతూ అరుస్తున్నాయి. తోట బైటకు వస్తే ఇసుక పాన్పు యెదుట ప్రత్యక్షమైంది. ఆ పరువు మీద హాయిగా దొర్లుతూ వినీలాకాశం క్రింద వేదనలేని బ్రతుకును చవి చూస్తున్నాడు.

దగ్గరగా నాలుగు తాటిచెట్లు చతురస్రాకారంలో వుండి ఆ నాలుగు చెట్లనూ స్తంభాలుగాచేసి ఒక పాకను యెవరో కట్టారు. వర్షం పడినా యెండమండినా అందులో తల దాచుకోవచ్చు.



ఇదివరలానే ఈ రోజూ ఉమాపతి ఒంటిగా ఆ ఇసుకమీద హాయిగా దొర్లుతున్నాడు. రకరకాల పిట్టల కోలాహలం, గాలిలో సంగీతం వింటూ విశ్రాంతి తీసుకుంటున్నాడు. చప్పున అల్లంత దూరంలో ఒంటిగా వున్న జీడి చెట్టునించి యెండు పుల్లలు క్రిందికి పడుతున్నాయి. ఆ విరిచే తీరు, క్రిందికి విసిరేటప్పుడు కలిగే చప్పుడు లయతప్పని మద్దెల వాయింపులా వుంది. చప్పున ఒక యౌవని చెట్టుపైనించి క్రిందికి గెంతడం చూశాడు. గెంతిన ఆ ఆడది తన వునికిని గుర్తించకుండా జాకెట్టు దాయని యౌవనాన్ని ప్రకృతి అందంలో భాగమన్నట్లు వదలి, పుల్లలేరుకుంటోంది. ఈ ప్రకృతి అందంలో లేని పూరింపేదో ఈమె అందంలో వుంది. ప్రకృతి లాలింపు విశ్రమింపజేస్తున్న నరాలొక్కసారి లాగిన కళ్ళాలై పరుగెత్తుతున్న పందెపు గుర్రంలా అయిపోయాడు. ఆ క్షణాల్లో తను న్యాయమూర్తి అన్న తలపే రాలేదు. లేచి ఆమె దగ్గరగా వెళ్ళాడు. ఆమె అతనిని చూడగానే చీరతో ఒళ్ళు కప్పుకుని పుల్లల బుట్ట నెత్తిన పెట్టుకుని గబగబ కదలి పోయింది.

అక్కడ యెంతసేపో ఒంటరిగా వుండలేకపోయాడు. కదలి మళ్ళీ తను రోజూ చేరుకునే టైమ్ కన్నా ముందుగానే మేనమామ ఇంటికి వెళ్ళాడు. వెళ్ళేసరికి గ్రీకు వీరుడు ఉమాపతి మేనమామతో అప్పటికి యేం విన్నవించుకున్నాడో అతను 'అలా త్రోవలోనికిరా' అనటం ఉమాపతి విన్నాడు. అక్కడి గందరగోళంలో జోక్యం చేసుకోకుండా పెదనాన్న ఇంటివేపు వస్తే ఇక్కడ సిమ్మయ్య ప్రాధేయపడ్తూ,

"తమరు అప్పిస్తే నా కూతురు బతుకు గంగలో కలుస్తాది. నా కూతురు సిక్కు ఆడు వదుల్చుకోవాలంటే నాలుగు వందలేనా, ఆడుతిన్న బంగారానికి, పెళ్ళి ఖర్చులకి ఇచ్చుకోవాలి. ఎక్కడనించి తెస్తాడు? అదా — ఆడ్ని తప్ప ఇంకొకడిని కన్నెత్తి సూడనంటోంది."

"నీ కూతురి తప్పు లేకుండా వదిలేస్తాడా?" అందుకున్నాడు ఉమాపతి అనుకోకుండా.

"తమరు గద్దెమీదుండి తీరువు సెప్పిన మారాజులు. ఇనండి నా మనవి. నా కూతురు కాపరానికి యెళ్ళి మూడు నెలలైనాది. దాని కడుపు పండలేదంటే అదప్పుడే ముసలైనాదా? ముదుగైనాదా? అది నలుగురితో కలివిడిగా వుంటాది. ఇష్టంలేకపోతే యిలవైన వజ్రాన్ని గాజు పెంకు అంటారు మా అల్లుడు లాంటోళ్ళు."

ఉమాపతి వచ్చిన వారం రోజులకే మేనమామ, పెదతండ్రి రెండు వేపులా పరోక్షంగా కాసి, తన మనసులో ఒకరిపై ఇంకొకరికి వున్న ఈర్ష్యను పైకి పొక్కకుండా

లోలోనే పండించుకుంటున్నారు. పోల్చుకున్నాము.

నెల రోజులలో మేనమామ తలుచుకున్నది చేశాడు. అతని గురించి తను చాలా తెలుసుకున్నాడు. నాలుగు రకాల చేతివ్రాతలతో డాక్యుమెంట్లు రాయగల నేర్పరి ఈ మేనమామ మధుసూదనం. రెండు చేతులూ రెండు కాళ్ళూ పెన్నుపట్టి రాయగలడు. అతనివద్ద ఎంత పంచాంగాలు జ్యోతిష్కునివద్ద దొరికినట్లు, ఇరవైయేళ్ళ పాత తెల్లకాగితాలు, ఖాళీ స్టాంపు పేజీలూ దొరుకుతాయట!

ఇలాంటి మధుసూదనం యెల్లప్పుడూ జగడమాడే భార్యను పొందాడు. ఎందుకు భార్యాభర్తలు జగడం ఆడుకుంటారో తనకు అంతు చిక్కలేదు. ఎవరూ చెప్పరు. ఎవరి దగ్గరకూ తీర్పుకు వెళ్ళరు. బయటపడితే ఈ కేసును తప్పక విచారించాలన్న భ్రాంతితో ఉన్న ఉమా




పతికి అలాంటి అవకాశం నెల దాటినా దొరకలేదు.

ఈలోగా తను రోజూ ఒంటరిగా షికారు తన నిర్ణీత స్థానానికి వెడుతున్నాడు. ఇన్నాళ్ళూ యెదురు చూస్తూ వున్నాడు. వయసుతో ఉప్పొంగిన వూహలు కొట్టులో కూర్చునే వయసుహాన్పాక చంపుకున్నాడు. కానీ అవి, మట్టిలో దాగున్న దుంప నీరు పడ్డాక మొక్క మొలిచినట్లు ఇప్పుడు ఈ యవ్వనిని యేకాంతంగా చూడగానే మొలిచాయి. భార్య చక్కని దేహాన్ని, చలిలో వెచ్చదనం మగాడికి ప్రసాదించగల శరీర పుసంపు లామెకు లేవు. అవ్వను పట్టుకుని వసంత మాడినంత అధ్వాన్నంగా లేకపోయినా, ఇప్పుడిప్పుడే వసంతం ఆడదానికి వయసుకత్తెను కనుగొన్నట్లు భ్రాంతి జెంది యెల్ల వేళల లోను ఆమె గురించే ఆలోచిస్తున్నాడు. తను చూస్తుండగానే పదిమంది పెద్దలు చేరి విడాకుల పత్రం రాయించేశారు. గ్రీకు వీరుడికి డబ్బెక్కడిదీ?

"మామా నువ్వుగాని డబ్బిచ్చావా?" అడిగాడు ఉమాపతి.

"అంత తెలివి తక్కువ వాడిని కాదు."

"అయితే ఎక్కడినించి వచ్చింది?"

"ఆ గాథ అంతా వింటావా?"

"చెప్పు."

"వీళ్ళు ముగ్గురు అన్నదమ్ములు. వీడు చిన్నప్పుడే ఈ వూరు పెంపకానికి యే రాతా గీతా లేకుండా వచ్చేశాడు. వీడి పెద్దమ్మ వీడిని పెంచి పెళ్ళిచేసి, చచ్చింది. ఒక సెంటు భూమిగాని, నగదుగానీ లేదు. పెళ్ళాం పోకులాడి. కిలాడి. ఇక్కడా అక్కడా గడ్డి నములుతుందని విన్నాను. పైకి పతివ్రతలా కనిపిస్తుందిలే. కానీ మెత్త మెత్తగా అన్ని పనులూ చేసేస్తుంది. దానికి తోడు వయస్సు తెచ్చిన ఒంపులు యెక్కడా చెక్కు చెదరేదు. వాడికి కాలంలో పడిన విత్తనంలా కాలంలో పుట్టిన కొడుకు కావాలి. దీనితో తెగతెంపులు చేసుకోడానికి కావలసిన డబ్బు వీడిదగ్గర లేదు. పెద్ద మనుషులను తీసుకువెళ్ళి నా వంతు నాకివ్వండని అన్నదమ్ముల దగ్గరకు వెళ్ళాడు. ఆరు మైళ్ళ దూరంలో వున్న వాళ్ళు ఇక్కడికి వినిపించినట్లు లేదని పొమ్మన్నారు. అప్పుడు వాడికి నేనే గతయ్యాను. ఆ వూరు కరణాన్ని పట్టుకున్నాను. మేం ఒక సెటిల్‌మెంట్‌కు వచ్చాం. కరణం చేతిలో వాళ్ళున్నారు. మేం పాపర్‌దావా వేస్తున్నామని నోటీసు ఇచ్చాం. వాళ్ళు ఆ నోటీసును ఆ కరణం దగ్గరకే తీసుకువెళ్ళారు. అతను వాళ్ళ ప్రక్కన వున్నట్లేవుండి చివరకు జడిపించగానే ఒక సెటిల్‌మెంట్‌కు వచ్చేశారు. ఆ డబ్బు విడాకుల ఖర్చులివ్వగా వాడు పెళ్ళి చేసుకోడానికి సరిపోతుంది."

సిమ్మయ్య తప్పత్రాగి చాలా రాత్రివరకూ నానా తిట్లూ తిట్టున్నాడు. ఆ తిట్లమధ్య కూతురికి ఒక దేవుడిలాటోడికి తెచ్చి కట్టబెట్టానని హామీ ఇస్తున్నాడు. కూతురు కడుపు పండించేవాడు మొగుడుగా రావడానికి వుంటే, ఈ మీసాల్లేనోడి గురించి యెందు కేడుస్తావని కూతుర్ని ఓదారుస్తున్నాడు. ఇలాంటి ఓదార్పులు రెండు రాత్రిళ్ళు విన్నాడు. మూడో రోజునుంచీ రాత్రింబగళ్ళు వింటున్నాడు

విడాకులిచ్చిన వారం నాడు గ్రీకు వీరుడు పెళ్ళి ప్రయత్నంలో వున్నాడు. తన జీతుల. రి తనంతో ఆస్తిలో భాగాన్ని సంపాదించి




యిచ్చిన కరం తనవంతు వందరూపాయలు తీసుకుపోయాడు. ఈ వూరి పెద్ద యెంత తిన్నాడో బయట పడలేదు. కానీ యింట్లో భార్యా భర్తకి హోరాహోరీ పైకి తెక్కని పోరాటం సాగుతోంది. ఇంట్లో వున్న ఉమాపతి అవకాశం కోసం కాసుకుని కూర్చున్నాడు. చివరకు ఓర్చలేని మగాడు ఒక్కసారి విజృంభించి పెళ్ళాం మీద "నన్ను భర్తనని జడిపించక – భర్తే చావు" అని అరచి వీధిలోనికి పోయాడు. దగ్గరనేవున్న ఉమాపతి మెల్లగా మేనమామ భార్య దగ్గరగా వెళ్ళి "ఎందుకంత పెద్ద మాటలు మామయ్య నోట వస్తున్నాయ్?"

ఆమె ఆవేశంతో తల కొట్టుకుంటూ–

"నా ఖర్మ... ఖర్మ"

"జగడానికి కారణం వినకూడదా?"

"మీరైనా కాస్త బుద్ధి చెప్పండి. రేపో నేడో కూతురి బిడ్డను యెత్తుకోబోతున్నా ఈ పాడు బుద్ధులింకా వదలకపోతే యెలా?"

"మామయ్యలో పాడుబుద్ధులా?"

"అది కాదన్నాదని పంతంపట్టి దాని విడాకులు రాయించారు. ఇలాంటి పాపాలు పదిచేస్తే చివరకు అడుక్కుతినమండీ?"

ఉమాపతికి అంతా అర్థమైపోయింది. ఆ అది అన్న ఆడదానిని

నానా రూపాలతో వూహించుకుంటున్నాడుగానీ ఈ నాటికీ ఆమె ముఖం చూడలేదు. తన సెలవులు ఆఖరౌతున్నాయి. ఆమెను చూడాలని తనకు మనసున్నా, తను అడిగి చూడగలిగినా, చూడగలిగే అవకాశాలు కలిగినా, ఆమెను చూడకండా వుండటానికే నిర్ధారించుకున్నాడు రేపు బయలుదేరి వెళ్ళిపోతాడనగా మామూలుగా ఈ వేళ సాయంత్రం ఏకాంతంగా షికారుకు వెళ్తున్నాడు. ఏటి వొడ్డున వున్నప్పుడే ఓ కోరా మేళం వినిపించింది. కనుక్కునే అవసరం లేకండానే తాగుడు మైకంలోవున్న సిమ్మయ్య అగపడి ఉమాపతిని ఆపి,

"ఆ యెదవ పెళ్ళిసేసుకుంటున్నాడు."

"నీ కూతురికెప్పుడు పెళ్ళి చేస్తావ్ ?"

"పెళ్లా ? డబ్బుండాలా ?"

"వాడు పెళ్ళికి డబ్బిచ్చాడుగా!"

సిమ్మయ్య పకపకా నవ్వుతూ "ఆ డబ్బా..? పెళ్లికి సరిపడ్డ డబ్బా అది..? యెదవడబ్బు. నా తాగుడికే సాల్లేదు" అనుకుంటూ వీధిలోనికి వెళ్ళిపోయాడు.

ఉమాపతి తలవంచుకుని మళ్ళీ ముందుకు సాగాడు. ఓడితోటలు, సరుగుడు తోటలుదాటి ఇసుక పాన్పుపై కూర్చున్నాడు. ఈ సిమ్మయ్య కూతురి కేసే లెస దగ్గ




రకు తీర్పుకు వస్తే ఈ నిజాలు బయటు పడవు ఈ కాకులు కోర్టుకురారు అనుకున్నాడు.

ఆకసంలో కదులుతున్న మేఘం నించి గబగబ వాన జల్లు కురవగానే లేచి ఆ టిచెట్లకు కట్టిన పాక లోనికి వెళ్ళాడు. వర్షం కొద్ది క్షణాల్లో మాయమై పోయింది. చల్లనిగాలి వీస్తుంటే మౌనంగా ఆ పాకలో ముకుళించి కూర్చుని యిదివరకు తను చూసిన చెట్టు వేపు చూస్తూ ఆ అందాన్ని ఊహిస్తూ నరాలను పొంగించుకుంటున్నాడు. ఇంతలో దివినుండి భువికి అమాంతంగా దిగిన గంధర్వాంగనలా తన ఊహలోని కాంత ఆ చెట్టు క్రిందికి రావటం కనిపించింది. అది ఊహ కాదు. నిజమని నిర్ధారించుకోడానికి కొంత సమయం పట్టింది. ఆమెను

తను చూడగలడు అక్కడినించి ఆమె తనను చూడలేదు అతని శరీరమంతా అగ్నిజ్వాలలు మండుతు పోతున్నాయి చూస్తూ చూస్తూ ఆమె తప్పించి యింకెవ్వరూ లేరు అరుస్తున్న పిట్టలు అగపడలేదు ఆకులైనా ఊల్లాడలేదు అంతా భయంకర నిశ్శబ్దం

ఆమె బుట్టతో తెచ్చిన పరుగుడు తొక్కను అగిపుల్ల వెలిగించి ముట్టించింది బహుశః చలి కాచుకోడానికేమోనని అనుకున్నాడు. ఆమె అందం యెక్కడ యెగిరి ప్రకృతిలో కలిసిపోతుందేమోనన్నట్టు చీరతో ఒళ్ళంతా కప్పుకుంది మండుతున్న మంట మీద మరికాస్త తొక్కు వేసింది మంటలు చెట్టుకు తగిలేటట్టు లేచాయి

ఆత్రుతతో కంటి రెప్ప వెయ్యని ఉమాపతి గుడిసెనుండి ఒక్క గెంతు వేసి, ఆమెను గట్టిగా బాహువుల్లో బంధించి, కుడికాలితో ఆమె ముట్టించుకున్న చీరకొంగు మంటను ఇసుకత్రోసి ఆర్పుతున్నాడు ఆమె అతని బాహుబంధాలనించి విడిపించుకోడానికి గింజుకుంటున్నా ఆ చలిలో ఆ వెచ్చని కౌగిలిని వదలించుకునే అమాయకుడు కాలేదు కాస్సేపటికి పెనుగులాటతో ఇద్దరూ మంటకు దూరంగా దొర్లుతున్నారు

చివరికి అమె అతని చేతిపై ఒక కాటు వేసింది ఐనా అతని భల్లూకపు పట్టునించి విడిపించుకునేసరికి ఆమె శరీరమంతా పూర్తిగా నలిగిపోయింది

ఆమె అలసిపోయి బుస కొట్టోంది ఆ బుస మాటలురాక యేడుపుగా మారింది పరుగుడు తొక్కుమంట ఆరిపోయింది గానీ ఇంకా ఉమాపతి కామజ్వాల చల్లారలేదు ఆమె యేడుస్తూనే —

"నన్ను సావనియ్య నేను సచ్చాక - యేం చేసినా చూడొచ్చానా ?"

"ఎందుకు చస్తున్నావ్ ?" ఎలాగో వణుకుతూ అడిగాడు

"ఆడిని తప్పించి కల్లోనైనా ఇంకో మొగాడ్ని కోరలేదు. అనుమానించాడు అవమానం సేసినాడు ఈ యేళ ఇంకోదాన్ని పెళ్ళాడుతున్నాడు నన్ను ఈ అగ్గిలో వురకనీ"

* * *

తిరిగి వచ్చిన ఉమాపతి వేసిన శిక్షల్లో అంత కాఠిన్యం కనిపించటం లేదని ఆ కోర్టుతో సంబంధంవున్న వాళ్ళంతా అనుకున్నారు

***